క్లుప్తంగా...

ఉప్పల్ నల్ల చెరువులో 2,346 విగ్రహాల నిమజ్జనం

ఉప్పల్: ఉప్పల్ నల్ల చెరువు బేబిపాండ్‌లో గురువారం అర్ధరాత్రి వరకు నిమజ్జన కోలాహలం కొనసాగింది. గురువారం అర్ధరాత్రి వరకు ఒక్కరోజే 246 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. వినాయక చవితి మూడో రోజు నుంచి శుక్రవారం వరకు 2,346 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు ఈఈ నాగేందర్ తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



అల్వాల్: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శైలజ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. వాతావరణ కాలుష్యం నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు, జాతీయ విభాగం అధికారులైన డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్ జీఎస్ జగన్, జి.మల్లికతో పాటు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలి

ఉప్పల్: అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై శుక్రవారం జలమండలి అధికారులతో ఉప్పల్ జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాయిరాం కాలనీ, ధర్మపురి, బీరప్పగడ్డ తదతర ప్రాంతాల్లో మంజూరైన పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. ఆనంద్‌నగర్ కాలనీ, మహాంకాళి ఫంక్షన్ హాల్ నుంచి రిలయన్స్ సీవరేజ్ పైప్‌లైన్ వేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ కుమార్, డీజీఎం రజనీకాంత్‌రెడ్డి, ఏజీఎం సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌కు ఉద్యమకారుడి గుడ్‌బై

- బీఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేదు
- మైనంపల్లి వెంటే ఉంటానన్న లక్ష్మణ్‌రావు



కొలుముల లక్ష్మణ్‌రావు

గౌతంనగర్: గౌతంనగర్‌కు చెందిన ఉద్యమకారుడు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కొలుముల లక్ష్మణ్‌రావు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశానని తెలిపారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌కు క్రమశిక్షణ లేదన్నారు. ప్రొటోకాల్ పాటించడంలో పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కొత్తగా వచ్చిన రాజకీయ నేతకు పట్టం కట్టడం తనకు మనోవేదనకు గురి చేసిందన్నారు. మల్కాజిగిరి ప్రాంతం కాకపోయినా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేతలకు స్థానికంగా ప్రజాప్రతినిధులుగా ఉన్న నాయకులు ఆహ్వానించడం శోచనీయం అన్నారు. తాను ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ కోసం తన జీవితాన్ని త్యాగం చేశానన్నారు. మూడుసార్లు గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడిగా పనిచేశానని గుర్తు చేశారు. తాను ప్రజానాయకుడు మైనంపల్లి హన్మంతరావు వెంటే ఉంటానని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఎంతో మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్నట్లు తెలిపారు.





ప్రమాదం.. అయినా నిర్మాణం..

అత్యంత ప్రమాదకరం.. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. పొరపాటున వైర్లకు ఏదైనా వస్తువు తగిలినా పెద్దఎత్తున నష్టం తప్పదు. హైటెన్షన్ విద్యుత్ వైర్లకు దూరంగా మాత్రమే నిర్మాణాలు చేయాలనే నిబంధనలు ఉన్నా.. పట్టించుకునే వారే లేరు. అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు ఉంటే చాలు వైర్ల కిందే నిర్మాణాలు చేసుకోవచ్చు. పర్యవేక్షించాల్సిన అధికారులు, సంబంధిత విద్యుత్ శాఖ అటువైపు కన్నెత్తి చూసిన పాపానపోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. – మేడిపల్లి

- అనుమతి లేకున్నా యథేచ్ఛగా నిర్మాణాలు
- నోటీసులతోనే సరిపెడుతున్న అధికారులు

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ ప్రాంతంలో పలు కాలనీల్లో హైటెన్షన్ విద్యుత్ లైన్లు ఉన్నాయి. ప్రమాదకర విద్యుత్ లైన్ల కింద నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా యథేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. హైటెన్షన్ లేన్ల కింద కమర్షియల్ నిర్మాణాలు వెలుస్తున్నాయి. పీర్జాదిగూడ సాయిఐశ్వర్య, వెంకటరమణ కాలనీల్లో కొందరు ప్లాట్ల యజమానులు జోరుగా నిర్మాణాలు చేస్తున్నారు.

నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం..

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైటెన్షన్ విద్యుత్ లేన్‌లో నిర్మాణాలకు అనుమతులు లేవు. వెంకటరమణ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ముప్పు వాటిల్లే ఎలాంటి నిర్మాణాలైనా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.

– సమ్యానాయక్, మున్సిపల్ కమిషనర్

దశలవారీగా అన్ని మౌలిక వసతులు

- అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం..
- మంత్రి చామకూర మల్లారెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో రూ.4.28 కోట్లతో బొల్లిగూడ ప్రధాన రహదారికి రూ.84 లక్షలు, టెలిఫోన్ కాలనీలో రూ.కోటి, జలమండలి నుంచి బొల్లిగూడ రోడ్డుకు రూ.93 లక్షలు, ఆర్టీసీ డిపోనకు వెళ్లే రహదారి రూ.20 లక్షలు, చిలుకానగర్ వెళ్లే రహదారికి రూ.కోటి, తిరుమల మెడోస్ కాలనీలో రూ.30 లక్షలతో ఛాట్‌పూజ ఘాట్ పనులకు, వీరారెడ్డినగర్ కాలనీలో వృద్ధుల భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దశలవారీగా అన్ని మౌలిక వసతులు కల్పించి మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా రోడ్లు, పారిశుధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, కొత్త దుర్గమ్మగౌడ్, కొత్త శ్రీవిద్యగౌడ్, సుమన్ నాయక్, చీరాల నర్సింహ, నేతలు పులకండ్ల జంగారెడ్డి, గుర్రాల వెంకటేశ్‌యాదవ్, సిగురు రేణుక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఆఫీసును కబ్జా చేశారంటూ ఆరోపణ

వీరారెడ్డినగర్ కాలనీలో వృద్ధుల భవానికి స్థలం కేటాయించి శుక్రవారం మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేసిన స్థలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డి తన పదవిని ఉపయోగించి బలవంతంగా తమ కార్యాలయం స్థలం లాక్కున్నారన్నారు. గతంలో నిర్మాణం చేపట్టేందుకు పిల్లర్లు వేశామని, ఇప్పుడు సదరు స్థలం వారికి కేటాయించడం సబబు కాదని ఆరోపించారు.

అభివృద్ధి పనుల్లో అలసత్వంపై ఆగ్రహం

మల్లాపూర్: నాచారం డివిజన్‌లో మంజూరైన పనులు కూడా ప్రారంభించకపోవడంతో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులు, క్రాంటాకర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈఈతో కలిసి శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. కార్తికేయనగర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎన్నికల్లోపు పూర్తిచేయాలని, అన్నపూర్ణ కాలనీలో నిధులు మంజూరైనా పనులు ప్రారంభించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాఘవేంద్రనగర్ రోడ్డుకు నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరానగర్‌లో డ్రైనేజీ లేన్ పనులు మధ్యలో నిలిపివేశారని, పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డీఈ రూప, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు మేకల ముత్యంరెడ్డి, రాంబాబు, జయపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదగిరి, ప్రీతిరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మల్లాపూర్: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కాంట్రాక్టర్లుకు సూచించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డినగర్ కాలనీ హనుమాన్ ఆలయం వద్ద నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులు జరిగేటప్పుడు అధికారులు దగ్గర ఉండాలన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో అవసరమైన చోట సిమెంట్ రోడ్లను వేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మల్లాపూర్ ఏఈ ప్రవంతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి వాసుగౌడ్, బీఆర్ఎస్ నేతలు పల్లె కుమార్‌యాదవ్, బుసాని రఘు, ఏల్లేష్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.



మల్లాపూర్ కేఎల్‌రెడ్డినగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

పరిపాలన సౌలభ్యం కోసం అధికారులు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో పరిపాలన సౌలభ్యం, పారదర్శకమైన వ్యవస్థ కోసం ఆఫీస్‌లో రెగ్యులర్ స్టాఫ్‌గా విధులు నిర్వర్తిస్తున్న అధికారులను ఆస్తి పన్ను వసూళ్లకు కేటాయించినట్లు కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటాయించిన అధికారులు రెవెన్యూ విభాగంలోని సమస్యలైన అసెస్‌మెంట్, మ్యూటేషన్, ఇతర పర్యవేక్షణ నిమిత్తం డివిజన్ల వారీగా కేటాయించినట్లు తెలిపారు. 1 నుంచి 4వ డివిజన్ వరకు సంగీత ఫోన్: 90591 84390, 5 నుంచి 10వ డివిజన్ వరకు నారాయణరెడ్డి ఫోన్: 98487 02549, 11 నుంచి 16వ డివిజన్ వరకు కమలాకర్ ఫోన్: 83099 90490, 17 నుంచి 23వ డివిజన్ వరకు జాన్‌పాల్‌రెడ్డి ఫోన్: 98491 71748, 24 నుంచి 28వ డివిజన్ వరకు వనిత ఫోన్: 95059 26699లను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు వారికి కేటాయించిన వార్డుల్లో ఆస్తిపన్ను చెల్లింపులు, రెవెన్యూ విభాగ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

బోడుప్పల్: చెంగిచర్ల ఆర్టీసీ డిపో పరిధిలో నడిచే బస్సులకు సంబంధించిన ప్రయాణికుల సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం కవిత ఒక ప్రకటనలో వెల్లడించారు. చెంగిచర్ల నుంచి జంట నగరాలకు బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో వివరాల కోసం 78930 88433 ఫోన్ చేయాలని కోరారు.

లైంగికదాడికి పాల్పడ్డ వారిని ఉరి తీయాలి

కుషాయిగూడ: చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై లైంగికదాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ నియోజకవర్గం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్ చౌరస్తా నుంచి మంగాపురం మీదుగా హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని మండిపడ్డారు. నిందితులను తక్షణమే ఉరి తీయాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఆలకుంట శ్రీను, వేముల శ్రీను, కాంతాల నర్సింహ, పల్లపు సంపత్, వడ్డె హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

మల్లాపూర్: భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూనగర్‌కు చెందిన యువకులు నాగార్జున్‌గౌడ్, పి.మహేష్, రామస్వామి, కళ్యాణ్, మహేష్, రాము, శివ, మహేష్, వంశీ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న దృశ్యం

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మల్కా కొమురయ్య బ్యాడ్మింటన్ అకాడమీ యునెక్స్ సన్‌రైస్ తెలంగాణ రాష్ట్ర ద్వితీయ అండర్ లెవన్-11 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. పోటీలు వచ్చేనెల 2వ తేదీ వరకు కొనసాగుతాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్కా కొమురయ్య, డాక్టర్ కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వికాస్ హర్ష, యశ్వసి, ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో బండారి లక్ష్మారెడ్డి



కాప్రాలో మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని శుక్రవారం కాప్రా సర్కిల్‌లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాప్రాలో ఈద్గా కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు ఎంకే బద్రోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి



వెంకటాపురంలో సమావేశమైన మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సబితకిషోర్

అల్వాల్: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెంకటాపురం డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ కల్పిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రజలకు చేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిషోర్‌గౌడ్, ప్రభాకర్, సంతోష్, సంపత్, మల్లేష్, కన్నా, మోసిన్, కృష్ణారావు, జామా మహేందర్, స్వప్న, రమాదేవి, అమృత తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

నేరేడ్‌మెట్ డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీ హౌసింగ్ సొసైటీ సభ్యులతో మర్రి రాజశేఖర్‌రెడ్డి సమావేశమయ్యారు. స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డిఫెన్స్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, కరంచంద్, కాలనీ అధ్యక్షులు సారథి, కేవీ రావు, శివయ్య, చౌదరి, సాంబశివరావు, ప్రకాష్‌రావు, మహేష్, రాజు, సాయిగౌడ్, నారాయణరెడ్డి, రాజేష్, ఉత్తమ్‌రెడ్డి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.




నేరేడ్‌మెట్ డివిజన్ డిఫెన్స్ కాలనీలో సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి

రూ.4,21,000



కుషాయిగూడ: గాంధీ మెమోరియల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో లడ్డూను రూ.4.21 లక్షలకు సొంతం చేసుకున్న కౌకుట్ల జీవన్‌రెడ్డి

రూ.6,00,000



మల్లాపూర్: నాచారం శాంతి గార్డెన్స్ అపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రూ.6 లక్షలకు దక్కించుకున్న రాజ సుబ్రహ్మణ్యం

రూ.3,22,116



మేడిపల్లి: పీర్జాదిగూడ కార్పొరేషన్ 3వ డివిజన్ సత్యనారాయణపురం కాలనీ శ్రీదుర్గామల్లేశ్వరి దేవాలయంలో రూ.3,22,116లకు లడ్డూను దక్కించుకున్న పెద్ది భాగ్యలక్ష్మీ ప్రతాప్‌రెడ్డి దంపతులు

రూ.1,00,001



బోడుప్పల్: చెంగిచర్ల కాకతీయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద లడ్డూను కాకతీయ కాలనీ అధ్యక్షుడు కర్షక కృష్ణగౌడ్ దంపతులు రూ.1,00,001లకు దక్కించుకున్నారు.

రూ.6,15,555



అల్వాల్: వీబీ సిటీలో వినాయకుడి లడ్డూను రూ.6,15,555 రికార్డు ధరకు వీబీ సిటీ కాలనీకి చెందిన సాయిఅఖిల్ దక్కించుకున్నాడు.